ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్త విభాగం

జాతీయ వార్తలు

తేదీ 28.06.2025 సమయం12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. భారతీయ సంప్రదాయాలను యువతకు పరిచయం చేయడంలో ఆచార్య విద్యానంద్ జీ మహరాజ్ కీలక పాత్ర పోషించారని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చెప్పారు.
2. ఇరాన్, ఇజ్రాయెల్ దేశాలలో పోరాటం జరుగుతున్న ప్రాంతాల నుంచి ఆపరేషన్ సింధు కింద ఇంత వరకు 4,415 మంది భారతీయులను స్వదేశానికి సురక్షితంగా తీసుకుని వచ్చారు.
3. వ్యవసాయ వినియోగానికి నీటి పన్ను విధిస్తారని వచ్చిన వార్తలను ప్రభుత్వం ఖండించింది.
4. మహిళా క్రికెట్ లో భారత ఇంగ్లండ్ ల మధ్య మొదటి T20 క్రికెట్ మ్యాచ్ ఈ సాయంత్రం నాటింగ్ హామ్ లో జరుగుతుంది.

----------------------

**DAY. PM – ACHARYA:**

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఈరోజు ఆచార్య విద్యానందజి మహారాజ్ శతజయంతి ఉత్సవాలను న్యూఢిల్లీలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఒక స్మారక నాణెం , తపాలా బిళ్ళ విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ ప్రధానమంత్రి విద్యానంద జీ మహారాజ్ గొప్ప జైన్ సాధువు అని భారత సంప్రదాయాలను యువజనులకు పరిచయం చేశారని అన్నారు. ఏడాది పాటు జాతీయస్థాయిలో ఈ శతజయంతి ఉత్సవాలు జరగనున్నాయి. ఆచార్య విద్యానంద్ జీ ప్రస్తావన వస్తే తాను ఎంతో భావోద్వేగం చెందుతానని , ఆయన చెప్పిన

ప్రవచనాలు,   ఆయన జీవితం ఎన్నటికీ స్ఫూర్తిదాయకంగా ఉంటాయని ప్రధానమంత్రి పేర్కొన్నారు. ఆచార్య విద్యానంద్ మహారాజ్ చెప్పిన ప్రవచనాలను గురువాక్యంగా శిరసా వహించి అనుసరించాలని మోదీ చెప్పారు. భగవాన్ మహావీర్ అహింస భారతి ట్రస్ట్ తో కలిసి ప్రభుత్వం ఆచార్య విద్యానంద జీ మహారాజ్ శతజయంతి ఉత్సవాలను ఏడాదంతా నిర్వహించనుంది. జైన్ ఆధ్యాత్మిక నాయకుడు సామాజిక సంస్కర్త అయిన విద్యానంద జీ శతజయంతిలో భాగంగా సాంస్కృతిక, సాహిత్య, విద్య, ఆధ్యాత్మిక కార్యక్రమాలను దేశవ్యాప్తంగా నిర్వహించనున్నారు. జైన్ సిద్ధాంతాలు నీతులపై ఆచార్య విద్యానంద జీ మహారాజ్ 50 కి పైగా పుస్తకాలను రచించారు. దేశవ్యాప్తంగా ప్రాచీన జైన ఆలయాల పునరుద్ధరణలో ఆయన కీలక పాత్ర పోషించారు విద్యారంగంలో ముఖ్యంగా ప్రాకృత జైన సిద్ధాంత ప్రాచీన భాషల విద్యలో ఆయన ఎంతగానో కృషి చేశారు.

NSD

**PM - NARSIMHA RAO:**

మాజీ ప్రధానమంత్రి పీవీ నరసింహారావు జయంతి సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆయనకు ఘనంగా నివాళులర్పించారు భారత్ అభివృద్ధిని తీర్చిదిద్దడంలో ఆయన ముఖ్యమైన పాత్ర పోషించారని అంటూ భారత్ అభివృద్ధి ప్రస్థానంలో అత్యంత కీలకమైన దశలో ఆయన అందించిన సమర్ధవంతమైన నాయకత్వానికి గాను దేశ ప్రజలు ఎన్నటికీ కృతజ్ఞులై ఉంటారని అన్నారు ఆయన మేధస్సు వివేకం పాండిత్యం ఇంతగానో ప్రాచుర్యం పొందాయని మోడీ అన్నారు.

**NSD**

## COURT OF ARBITRATION

జమ్మూ కాశ్మీర్ కేంద్ర పాలిత ప్రాంతంలో ఉన్న కిషన్ గంగా రాట్లే ప్రాజెక్టులకు సంబంధించి వివాద తీర్పు న్యాయస్థానంగా తనని తాను చెప్పుకునే కోర్ట్ అఫ్ ఆర్బిట్రేషన్ జారీ చేసిన రూలింగను మన దేశం తిరస్కరించింది.        1960 సింధు జల ఒప్పందం కింద ఏర్పాటు

చేసినట్లుగా చెప్తున్న అక్రమ కోర్ట్ అఫ్ ఆర్బిట్రేషన్ ఇచ్చిన రూలింగ్ ను తాము తిరస్కరిస్తున్నామని విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలియజేసింది. పహల్గాం ఉగ్రవాద దాడి అనంతరం సింధు జల ఒప్పందాన్ని భారత్ నిలుపు చేసింది అన్న విషయాన్ని మంత్రిత్వ శాఖ గుర్తు చేసింది. ఈ ఒప్పందం కింద ఎటువంటి నిర్ణయాలను నిబంధనలను భారత్ ఇక పైన అనుసరించవలసిన బాధ్యత లేదని మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది.

**OPERATION SINDHU:**

ఇరాన్, ఇజ్రాయెల్ దేశాలలో పోరాటం జరుగుతున్న ప్రాంతాల నుంచి ఆపరేషన్ సింధు కింద ఇంత వరకు   4415 మంది భారతీయులను స్వదేశానికి సురక్షితంగా తీసుకుని వచ్చారు. ఇందులో ఇరాన్ నుంచి  3,597 మంది, ఇజ్రాయెల్ నుంచి 818 మందిని ప్రత్యేక విమానాల్లో తరలించారు. వారిలో  14 మంది  Overseas Citizenship of India, OCI card-holderలు, 9 మంది  నేపాలీ  జాతీయులు,  నలుగురు  శ్రీలంక  జాతీయులు ఉన్నారని విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ తెలియచేసింది.

NSD

**WATER TAX - FACT CHECK**

వ్యవసాయ వినియోగానికి నీటి పన్ను విధిస్తారని వచ్చిన వార్తలను కేంద్ర ప్రభుత్వం తిరస్కరించింది. కొత్త పథకమైన కమాండ్ ప్రాంత అభివృద్ధి నీటి నిర్వహణ ఆధునికీకరణ పథకం కింద పన్ను విధిస్తారని వచ్చిన వార్తలు నిరాధారమని అసత్యమని జల శక్తి మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది ఈ పైలట్ ప్రాజెక్ట్ కింద అటువంటి నిబంధన ఏదీ లేదని ప్రభుత్వం రైతుల పైన నీటి వినియోగానికి పన్ను విధించేందుకు సంబంధించి ప్రభుత్వం ఎటువంటి ఆదేశాలు ఇవ్వలేదని జల శక్తి మంత్రిత్వ శాఖ స్పష్టం చే     సింది.  వ్యవసాయం నీరు రెండు రాష్ట్రాలకు సంబంధించిన అంశమని వినియోగ చార్జీల వసూలు అనేది రాష్ట్ర ప్రభుత్వాల పరిధిలో కనుక కేంద్ర ప్రభుత్వం ఎటువంటి నిర్ణయం తీసుకోలేదని స్పష్టం చేశారు     . మీడియాలో కొన్నిచోట్ల

తప్పుదోవ పట్టించే విధంగా ఈ అసత్య కథనాలు వచ్చాయని రైతులు ఇకపై ఈ పథకం కింద నీటి వినియోగానికి పన్ను చెల్లించవలసి ఉంటుందన్న వార్తలను భాగస్వాములు నమ్మరాదని వాస్తవాలను పరిశీలించిన అనంతరం మీడియా సరైన కథనాలను ప్రచురిస్తే బాగుంటుందని మంత్రిత్వ శాఖ తన ప్రకటనలో పేర్కొంది.

NSD

**PM - MANN KI BAAT:**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ తన మనసులోని ఆలోచనలను దేశ, విదేశాల ప్రజలతో పంచుకునే మన్ కీ బాత్ ప్రసంగం ఈనెల 29 ఆదివారం ఉదయం 11 గంటలకు ఆకాశవాణిలో ప్రసారం అవుతుంది. ఇది ప్రతినెలా ప్రసారమయ్యే రేడియో కార్యక్రమంలో 123వ సంచిక. కాగా , ఈ కార్యక్రమం ఆకాశవాణి, దూరదర్శన్ మొత్తం నెట్వర్క్ , AIR న్యూస్ వెబ్సైట్, కేంద్ర సమాచార, ప్రసార శాఖ YouTube ఛానెల్లలో కూడా ప్రత్యక్ష ప్రసారం అవుతుంది. హిందీ ప్రసంగం ముగిసిన వెంటనే తెలుగు అనువాదం ప్రసారం అవుతుంది.

NSD

**REV. BIHAR - E – VOTING:**

మున్సిపల్ సంస్థల ఎన్నికల్లోను ఉప ఎన్నికల్లోను తొలిసారిగా మొబైల్ యాప్ ద్వారా ఈ వోటింగ్ జరిపే సౌకర్యం బీహార్ లో అమల్లోకి వచ్చింది. ఈ వోటింగ్ జరిపే తొలి రాష్ట్రంగా బీహార్ ఘనత సాధించింది. ఈరోజు 6 నగర పంచాయతీలు, 36 ఇతర మున్సిపల్ సంస్థల్లో ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు పోలింగ్ జరుగుతుండగా ఈ ఓటింగ్ లో పాల్గొనే ఓటర్లు తమ ఇంటి నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఓట్లు వేయవచ్చు.

NSD

## T20 WOMEN

మహిళల t20 క్రికెట్లో ఐదు మ్యాచ్ల సిరీస్ లో మొదటి టీ 20 క్రికెట్ మ్యాచ్ లో భారత్ ఇంగ్లాండ్ తో ఈ సాయంత్రం నాటింగ్ హం లో తలపడుతుంది. భారత కాలమానం ప్రకారం సాయంత్రం ఏడు గంటలకు నాటింగ్ హమ్ లోని ట్రెంట్ బ్రిడ్జ్ లో ఈ మ్యాచ్ ప్రారంభమవుతుంది. భారత

ఇంగ్లాండ్ మహిళా జట్ల మధ్య టి  20 క్రికెట్ మ్యాచ్ జరగడం   2023 డిసెంబర్ తర్వాత ఇదే మొదటిసారి.

NSD

**HOCKEY INDIA MASTERS CUP:**

Hockey India masters Cup 2025 నిన్న సాయంత్రం ముగిసనది. తమిళనాడు హాకీ యూనిట్ పురుషుల టైటిల్స్ గెలుచుకోగా , హాకీ అసోసియేషన్ ఆఫ్ ఒడిశా మహిళల టైటిల్ సాధించింది. ఏషియన్ స్నూకర్ టీం ఛాంపియన్షిప్ పోటీలో భారత్ సెమి ఫైనల్స్ కి చేరుకుంది. కొలంబలో నిన్న జరిగిన మ్యాచ్లో ఖతార్ కి చెందిన ప్రత్యర్థులపై 3-0 తేడాతో విజయం సాధించి భారత ట్టు సెమి ఫైనల్స్ చేరుకుంది. డబుల్స్ విభాగంలో పంకజ్ అద్వానీ   , బ్రిజేష్ ధమాని ఖత్తార్ కి చెందిన ప్రత్యర్థులను 7-5 తేడాతో ఓడించారు.

NSD

**DIWAKER DP-I 28.06.2025**

**DAY. PM - ACHARYA**

Prime Minister Narendra Modi today inaugurated the centenary celebrations of Acharya Vidyanand Ji Maharaj in New Delhi today. On the occasion, special commemorative coin and postage stamp was also released. Addressing the gathering, Mr Modi said, the great Jain seer was instrumental in connecting the youth with Indian traditions.

(BYTE: PM)

The programme marked the formal commencement of a year-long national tribute, being organised by the government, in collaboration with Bhagwan Mahaveer Ahimsa Bharti Trust to honour the 100th birth anniversary of Acharya Vidyanand Ji Maharaj. He was a revered Jain spiritual leader and social reformer. The year-long celebration will include cultural, literary, educational, and spiritual initiatives across the country, aimed at celebrating his life and legacy and spreading his message. Acharya Vidyanand Ji Maharaj authored more than 50 works on Jain philosophy and ethics. He played an instrumental role in the restoration and revival of ancient Jain temples across India and worked for education, especially in Prakrit, Jain philosophy, and classical languages.

<><>ANUPAM/1155

**DIWAKER DP-I 28.06.2025**
**PM - NARSIMHA RAO**

Prime Minister Narendra Modi today paid tribute to former Prime Minister PV Narasimha Rao on his birth anniversary. Recalling his pivotal role in shaping India’s development, Mr Modi said that the nation is grateful to PV Narasimha Rao for his effective leadership during a crucial phase of India’s development trajectory. He added that his intellect, wisdom and scholarly nature are also widely admired.

**<><>ADARSH/1158**

**SHUKLA MP-I 28.06.2025**
**OPERATION SINDHU**

Under Operation Sindhu, a total of four thousand 415 Indian nationals have been evacuated so far which included 3,597 from Iran and 818 from Israel in special evacuation flights. In a statement, Ministry of External Affairs said that 14 OCI card-holders, 9 Nepali nationals, 4 Sri Lankan nationals and 1 Iranian spouse of an Indian national were also evacuated from Iran. The evacuated Indian nationals included more than one thousand five hundred women and five hundred children.

**CB/AMAN/0405**

**COURT OF ARBITRATION**

India has rejected a ruling issued by the so-called Court of Arbitration on the Kishenganga and Ratle hydroelectric projects situated in Indian Union Territory of Jammu and Kashmir. In a statement, the External Affairs Ministry dismissed the supplemental award given by the illegal Court of Arbitration purportedly constituted under the Indus Waters Treaty 1960. The Ministry said, the Indus Waters Treaty has been placed in abeyance by the country after the Pahalgam terrorist attack. The decision was taken in view of Pakistan's support to cross-border terrorism. The Ministry stressed that India is no longer bound to perform any of its obligations under the Treaty.

**E-VOTING**

Bihar has become the first state in the country to launch e-Voting facilities through mobile applications in municipal bodies elections and by-polls which are underway in the state today. Polling is taking place in Six Nagar Panchayat and 36 different other municipal bodies. Voting in the state began at 7 am and will conclude by 5 pm. For e-Voting, voters can cast their votes from till 1 pm from their homes.

**SHUKLA MP-I 28.06.2025**

**WATER TAX - FACT CHECK**

The Government has denied claims that it is planning to impose a tax on water usage for agricultural purposes. The Jal Shakti Ministry clarified that rumors pertaining to taxation under the new scheme - "Modernization of Command Area Development and Water Management" (M-CADWM) are baseless and false. According to the Ministry, there is no provision under this pilot project, nor any directive from the Government, to necessarily impose user charges on farmers for water usage. Furthermore, both agriculture and water are State subjects and any decision regarding the collection of user charges, falls under the jurisdiction of State Governments. The Ministry said that certain sections of the media have reported, inaccurately and misleadingly, that farmers will now be required to pay charges for the use of water under this scheme being piloted by the Centre. It has urged all stakeholders, including media outlets, to verify facts before publishing such reports, which may create unnecessary panic or confusion among the farming community.

**<><>ADARSH/0736**

**SHUKLA MP-II 28.06.2025**

**T20 WOMEN**

The highly anticipated five-match T20 International series between England Women and India Women kicks off today at Trent Bridge in Nottingham. The match will begin at 7 pm IST. This will be the first time the two sides will face each other in the 20-over format since December 2023.England Women enter the series in fine form, having recently completed a dominant white-ball sweep over West Indies Women in May and June. The hosts will be looking to carry that momentum into this clash

against one of their fiercest rivals. India Women, too, arrive with confidence after their commanding performance in the Sri Lanka Women's ODI Tri-Series, which they won in convincing fashion during April and May.

The five-match series is seen a rehearsal for the 2026 Women's World Cup, which will start on 12 June in London, with India opening their campaign two days later in Birmingham.

**NEELAM/NET/0550**

**DIWAKER DP-II 28.06.2025**

**FIH HOCKEY - INDIA CHINA**

In the FIH Pro League 2024-25, Indian Women's Team will take on their Asian rivals China in a do-or-die double header starting today in Berlin. The match will begin at 05:30 PM. China is currently placed fourth in the points table while India is placed last. The Salima Tete-led Indian squad will aim to end their campaign on a winning note. Likewise, Captain Saalima Tete said it is a very crucial double header for India over the weekend, but we will draw inspiration from the Indian Men's Team which finished with an inspiring win against Belgium.

**<><><>CHIRAG/HOCKEY INDIA WEBSITE/1032 HRS**